

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన కలెక్టర్ల సదస్సుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సీఎం కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.





బస్టాండ్‌లో సెలవుల రద్దీ

సంక్రాంతి సందర్భంగా విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడంతో ఊళ్లకు వెళ్లే విద్యార్థులతో కరీంనగర్ బస్టాండ్ నిండిపోయింది. శనివారం నుంచి సెలవులు ఉండగా శుక్రవారం సాయంత్రం పిల్లలను ఇంటికి తీసుకెళ్లడానికి తల్లిదండ్రులు తరలివచ్చారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో బస్టాండ్ రద్దీగా కనిపించింది. మరో వైపు తగినన్ని బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

- స్టాఫ్‌ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి, కరీంనగర్





కిక్కిరిసిన బస్టాండ్, సీట్ల కోసం ప్రయాణికుల పాట్లు



బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఖరారు

- కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి సి అంజిరెడ్డి
- ఉపాధ్యాయుల స్థానానికి మల్క కొమురయ్య
- కాంగ్రెస్‌లో ఇంకా తర్జన భర్జన
- బీఆర్‌ఎస్ అభ్యర్థి ఉంటారో లేదో తెలియని పరిస్థితి



సి అంజిరెడ్డి, పట్టభద్రుల బీజేపీ అభ్యర్థి



మల్క కొమురయ్య, ఉపాధ్యాయు ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో బీజేపీ దూకుడుగా వ్యవహరిస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపిక విషయంలో ఇంకా తర్జన భర్జన పడుతుంటే, బీఆర్‌ఎస్ అభ్యర్థిని నిలుపుతుందో, లేదోననే అనుమానం ఆ పార్టీ వర్గాల్లోనే వ్యక్తమవుతున్నది. రాష్ట్రంలో సానుకూలంగా ఉన్న వాతావరణాన్ని వినియోగించుకొని ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవాలని కమలనాథులు ఉవ్విళ్లూరుతున్నారు. కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు బీజేపీ నాయకత్వం అభ్యర్థులను ప్రకటించింది. కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి సి అంజిరెడ్డిని ఉపాధ్యాయుల స్థానానికి మల్క కొమురయ్యను అభ్యర్థులుగా ప్రకటిస్తూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

ఫలించని బీజేపీ సీనియర్ నేతల ప్రయత్నాలు

పట్టభద్రుల స్థానానికి జిల్లాకు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, కిసాన్ మోర్చా మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి పొల్సాని సుగుణాకర్‌రావు గడిచిన నాలుగు నెలలుగా ఎన్నో ప్రయత్నాలు చేశారు. ఒక వైపు ఓటర్లను నమోదు చేపిస్తూ తమకు అనుకూలంగా ప్రచారం నిర్వహిస్తూ వస్తున్నారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో ఉన్న పార్టీ నేతలు ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖులను కలిసి తాము ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తితో ఉన్నామని అవకాశం కల్పించాలని కోరారు. అయితే చివరకు వారి ఆశలను వమ్ము చేస్తూ పార్టీ నాయకత్వం అంజిరెడ్డికి, మల్క కొమురయ్యకు అవకాశం కల్పించింది. మెదక్ జిల్లా రామచంద్రాపురంకు చెందిన సి అంజిరెడ్డి భార్య గోదావరి ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు. అంజిరెడ్డి గత రెండు దశాబ్ధాలుగా ఎస్ఆర్ ట్రస్టును స్థాపించి గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు తాగునీటి సౌకర్యాలు, విద్యావకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారు.

పెద్దపల్లి జిల్లా బందంపల్లికి చెందిన మల్క కొమురయ్య హైదరాబాద్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్వాహకులుగా ఉన్నారు. గత సంవత్సరం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన మల్కాజిగిరి నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థిత్వం కోసం తీవ్రంగా ప్రయత్నించారు. అప్పుడు ఈటల రాజేందర్‌కు అవకాశం దక్కగా మళ్లీ ఎమ్మెల్సీ ఎన్నికలపై దృష్టి సారించారు. ఈయన పెద్దపల్లి, నిర్మల్, హైదరాబాద్‌లో పల్లవి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ స్థాపించి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. పార్టీ నాయకత్వం వీరిద్దరి అభ్యర్థిత్వాలను ప్రకటించగానే టికెట్ కోసం ప్రయత్నించిన సుగుణాకర్‌రావు, గుజ్జుల రామకృష్ణారెడ్డి తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. గత 45 సంవత్సరాలుగా ఎన్నో కష్టాలకోర్చి పార్టీకోసం పనిచేసిన తనలాంటి వాళ్లను విస్మరించి ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో మాదిరిగానే, ఎమ్మెల్సీ సీట్లను కూడా కేటాయించడం బాధాకరమని సుగుణాకర్‌రావు అసంతృప్తిని వెలుబుచ్చారు. నాయకత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఈ రెండు స్థానాల్లో పార్టీ అవకాశాలను కాలదన్నుకోవడమేనని గుజ్జు రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించడం పార్టీ వర్గాల్లో కలకలం సృష్టిస్తున్నది.

కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల స్థానంలో 3,89,729 మంది ఓటర్లు ఉండగా ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 82,190 మంది ఓటర్లు ఉన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల సిరిసిల్ల జిల్లాలలో 1,76,309 ఓట్లు ఉన్నాయి. ఇవి మొత్తం ఓట్లలో 45 శాతం కావడం గమనార్హం. ఇదే విషయాన్ని పార్టీ నాయకులు ప్రస్తావిస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన వారికి పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తే గెలిచేందుకు ఎక్కువ ఛాన్స్ ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

కాంగ్రెస్‌లో తర్జన బర్జన

మార్చి మొదటి పక్షంలో జరగనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను ప్రకటించే విషయంలో కాంగ్రెస్ పార్టీ మీనమేషాలు లెక్కిస్తున్నదనే అభిప్రాయం ఆ పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతున్నది. కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ వి నరేందర్‌రెడ్డి, ఎన్నికల్లో పోటీ చేయడం కోసం ఉద్యోగానికి రాజీనామా చేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ హరికృష్ణ నియోజకవర్గ పరిధిలో గడిచిన మూడు నెలలుగా ఓటర్ల నమోదు చేపట్టి ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే పార్టీ నాయకత్వం ఎవరివైపు మొగ్గు చూపుతుందన్నది ఇంకా స్పష్టం కావడం లేదు. పీసీసీ స్థాయిలో పలు మార్లు చర్చలు జరిగినా రెండు రోజుల క్రితమే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ రాష్ట్రానికి వచ్చి రాష్ట్ర బాధ్యులతో చర్చించిన ఇంకా అభ్యర్థి పేర్లను ప్రకటించలేదు. బీజేపీ అభ్యర్థులను ప్రకటించడంతో ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం వెలువడవచ్చని అనుకుంటున్నారు.

బీఆర్‌ఎస్‌లో స్తబ్దత

ఎమ్మెల్సీ ఎన్నికలపై బీఆర్‌ఎస్‌లో స్తబ్దత కనిపిస్తోంది. కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, ఐఎంఏ నాయకుడు డాక్టర్ బీఎన్‌రావు, కాంగ్రెస్, బీజేపీ ఆశావాహులకు ధీటుగా నియోజకవర్గ పరిధిలో

మిగతా 8వ పేజీలో

పన్నుల వసూళ్లలో జమ్మికుంట మున్సిపాలిటీకి ప్రథమస్థానం



కమిషనర్‌ను సన్మానిస్తున్న మున్సిపల్ ఉద్యోగులు

జమ్మికుంట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో జమ్మికుంట మున్సిపాల్టీ ప్రథమ స్థానంలో నిలిచిందని కమిషనర్ ఎండి ఆయాజ్ తెలిపారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2024-25ఆర్థిక సంవత్సరం పన్నుల వసూళ్ల లో ఇప్పటి వరకు ప్రథమ స్థానంలో నిలిచామన్నారు. నల్లా బిల్లుల వసూళ్లలో రాష్ట్రంలో మూడవ స్థానం, భువన్‌లో వంద శాతం పూర్తి చేసి నాలుగవ స్థానంలో నిలువడం సంతోషంగా ఉందన్నారు. ఇంకా పన్నులు చెల్లించే వారు ఉన్నారని, మార్చి నెల ఆఖరి వరకు వంద శాతం వసూళ్లు చేయాలని సిబ్బందికి సూచించారు. పన్నుల వసూళ్లకు సహకరిస్తున్న పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మేనేజర్ రాజిరెడ్డి, ఆర్ఐ భాస్కర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

రైల్వేలైన్ నిర్మాణ పనులకు భూసేకరణ సమస్య

- రైల్వే అభివృద్ధికి సహకరించని రాష్ట్ర ప్రభుత్వం
- 2027 నాటికి కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్ పూర్తి
- కొత్తపల్లి రైల్వేస్టేషన్ జంక్షన్‌గా అభివృద్ధి
- కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్



రైల్వే స్టేషన్ నమూనాను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్‌రూరల్/భగత్‌నగర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): రైల్వేలైన్ పనులకు భూసేకరణ సమస్యగా మారిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లోని తీగ లగుట్టపల్లి, కొత్తపల్లి రైల్వేస్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైల్వే అభివృద్ధి కోసం భూసేకరణ విషయంలో అనుకున్నంతగా సహకరించడం లేదన్నారు. రైల్వేలైన్‌ల కోసం భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. కేంద్రం ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ భూసేకరణ సమస్య పరిష్కారం కాకపోవడంతో రైల్వేలైన్, ఆర్‌ఓబీ పనుల్లో జాప్యం జరుగుతుందన్నారు. కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వేలైన్ పనులను 2027 నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కరీంనగర్ రైల్వేస్టేషన్‌ను పూర్తిగా ఆధునికీకరించి మార్చి నాటికి అందుబాటులోకి రానుందన్నారు. కొత్తపల్లి రైల్వే స్టేషన్ పనులు 60 కోట్లతో పూర్తి కానున్నాయన్నారు. మూడు నెలల్లో ఉప్పల్ ఆర్‌ఓబీని అందుబాటులోకి తెస్తామన్నారు. ఉప్పల్ ఆర్‌ఓబీ నిర్మాణ పనులను మూడు నెలల్లో పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారన్నారు. రైల్వే స్టేషన్‌లలో జరుగుతున్న పనులను వేగవంతం చేయాలన్నారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా మోదీ 25 వేల కోట్ల రూపాయలు వెచ్చించి 1,350 రైల్వేస్టేషన్లను ఆధునికీకరించి ఆదర్శ స్టేషన్లుగా తీర్చి దిద్దుతున్నారన్నారు. సేతుబంధన్ స్కీం కింద 154 కోట్లతో కరీంనగర్ ఆర్‌ఓబీ నిర్మాణ పనులను చేపడు తున్నామన్నారు. ఆర్‌ఓబీ నిర్మాణంతో తీగలగుట్టపల్లి వద్ద రోడ్డు అధ్వాన్నంగా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని 36 లక్షల రూపాయలు మంజూరు చేయించామన్నారు. కొత్తపల్లి స్టేషన్ వద్ద సరుకు రవాణా సౌకర్యాలతో కొత్తపల్లి జంక్షన్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. టెండర్లు పూర్తయి పనులు కొనసాగుతున్నాయన్నారు. మార్చి నాటికి ప్రారంభించాలనే లక్ష్యంగా పనులు చేస్తున్నామన్నారు.

సిరిసిల్ల- వేములవాడ వద్ద మానేరు నదిపై వంతెన నిర్మించ బోతున్నామని దీంతో ఈ మార్గంలో రైలు ప్రయాణం సులభమవుతుందన్నారు. కొత్తపల్లి- మనో హరబాద్ రైల్వేలైన్ అందుబాటులోకి వస్తే మెదక్, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల కరీంనగర్ జిల్లాలోని పలు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. వచ్చే నెలాఖరు నాటికి ఉప్పల్ ఆర్‌ఓబీని అందుబాటులోకి తీసుకు రానున్నామన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి మున్సి పల్ ఛైర్మన్ రుద్ర రాజు, వాసాల రమేష్, కౌన్సిలర్లు, కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ముగ్గుల పోటీల్లో ముగ్గు వేస్తున్న కొక్కండ లహరి

రాష్ట్ర స్థాయి 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ముత్యాల ముగ్గుల పోటీల్లో కరీంనగర్‌కు ద్వితీయ స్థానం

10వేల రూపాయల నగదు బహుమతి అందుకున్న లహరి

కరీంనగర్ కల్చరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీల్లో కరీంనగర్‌కు ద్వితీయ స్థానం దక్కింది. ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోటీల్లో కిసాన్‌నగర్‌కు చెందిన కొక్కండ లహరి ప్రథమ బహుమతి సాధించి ఫైనల్ పోటీలకు ఎంపికై రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించి 10 వేల రూపాయల నగదు బహుమతిని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఆమె 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ ప్రతిభకు సమున్న త గౌరవం దక్కిందని అన్నారు. ఇలాంటి పోటీలు నిర్వహిస్తూ సమాజం లోని వ్యక్తుల ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' యాజమాన్యానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ప్రతియేటా పోటీల్లో పాల్గొంటూ తన ప్రతిభకు పదును పెడుతానని అన్నారు.

వైభవంగా ముక్కోటి వేడుకలు

కరీంనగర్ కల్చరల్, జనవరి 10 (ఆంధ్ర జ్యోతి): జిల్లాలోని ఆలయాల్లో శుక్రవారం భక్తి శ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి పూజలు నిర్వహించారు. భక్తులు బారులు తీరి ఉత్తర ద్వారం గుండా దర్శనాలు చేసుకున్నారు. ఉదయం 3 గంటల నుంచి 5 గంటల మధ్య ప్రారంభమైన దర్శనాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగాయి.



● మార్కెట్ రోడ్ వేంకటేశ్వరాలయంలో...

మార్కెట్ రోడ్ వేంకటేశ్వరాలయం వద్ద భక్తులు బారులు తీరి దర్శనం చేసుకున్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఇఓ కందుల సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ, జిల్లా అదనపు న్యాయమూర్తి నీరజ, మున్సిపల్ కమిషనర్ చౌహాన్ బాజ్‌పాయ్, దేవాదాయశాఖ సహాయ కమిషన్ నాయిని సుప్రియ, శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఉమేష్‌కుమార్ స్వామి వారిని దర్శించుకున్నారు. భగత్‌నగర్ జెడ్‌పి క్వార్టర్స్ ఆవరణలోని వేంకటేశ్వరాలయంలో శ్రీవారిని మేయర్ సునీల్ రావు-అపర్ణ దంపతులు దర్శించుకున్నారు. రాంనగర్ రమా సత్యనారాయణస్వామి ఆలయంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి, మంకమ్మ తోట వేంకటేశ్వరాలయంలో సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి దర్శించుకున్నారు.

● ఇల్లందకుంటలో..

ఇల్లందకుంట: శ్రీసీతారామ చంద్రస్వామి దేవాలయంలో జరిగే ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 5:15గంటలకు ముక్కోటి ఏకాదశి (వైకుంఠ) వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకుడు శేషం రామాచార్యులు స్వామి వారిని ఉత్తర ద్వారం వద్ద అసీనులు చేసి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు దర్శనం అనంతరం స్వామి వారిని గరుడ వాహనంపై అధిరోహించి మాడవీధుల గుండా ఊరేగించారు.



వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు



ఇల్లందకుంటలో స్వామివారి గరుడవాహన సేవ

ముక్కోటి శోభ


కొండగట్టులో ఉత్సవమూర్తులు

- వైభవంగా వైకుంఠ ఏకాదశి
- ఉత్తర ద్వారం గుండా స్వామి వారలను దర్శించుకున్న భక్తులు

ధర్మపురి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి, వేములవాడ, కొండగట్టు ఆలయాల్లో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారలను ఉత్తరద్వారం గుండా దర్శించుకున్నారు.

● ధర్మపురి క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాల మధ్య అర్చకులు ఉత్తర ద్వారం తెరిచారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ దంపతులు, ఎస్పీ అశోక్‌కుమార్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తదితరులు పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ వారందరికీ స్వామివారి శేషవస్త్రం కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జగరకుండా పోలీసు డీఎస్పీ రఘుచందర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.


వేములవాడలో పల్లకి సేవపై ఆలయంలోకి ప్రవేశిస్తున్న స్వామివారలు

వేములవాడలో..

వేములవాడ కల్చరల్ : ముక్కోటి ఏకాదశి వేడుకలు వేములవాడ రాజన్న ఆలయంలో వైభవంగా నిర్వ హించారు. ఈవో వినోద్‌రెడ్డి నేతృత్వంలో ఆలయ ప్రధాన అర్చకులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం పార్వతిసమేత రాజరాజేశ్వ రస్వామి, లక్ష్మీఅనంతపద్మనాభస్వామి వారలను పల్లకి సేవపై ఉత్తర ద్వారా ప్రవేశం చేపట్టారు.

కొండగట్టులో..

మల్యాల : కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా వేకువ జామున వైభవంగా పూజలు నిర్వహించారు. ఆంజ నేయస్వామికి పంచామృత అభిషేకం చేశారు. దేవస్థానం తరపున పట్టువస్త్రాలను బహుకరించారు. ప్రత్యేకించి అలంకరించిన శ్రీదేవి, భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులను ఆలయ ఉత్తర ద్వారం వద్ద ప్రతిష్ఠించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ఉత్తరద్వారం గుండా ఉత్సవమూర్తులను దర్శిం చుకున్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం న్యాయ మూర్తి నీరజ ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్య క్రమంలో ఏఈవో వైరాగ్యం అంజయ్య, పర్య వేక్షకులు పాల్గొన్నారు.


ధర్మపురి లక్ష్మీనరసింహ ఆలయంలో స్వామివారి ఊరేగింపు


ధర్మపురిలో భక్తుల క్యూ


కొండగట్టులో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు


రాజన్న ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

శంకరపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం ఆముదాల పల్లి గ్రామ శివారులో శుక్రవారం కారు బైక్‌ను ఢీ కొట్టిన ప్రమాదం లో ఓ మహిళకు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తగట్టు గ్రామానికి చెందిన సుజాత అనే మహిళ జమ్మికుం టలో ఉద్యోగం ముగించుకొని ఓ వ్యక్తితో స్వగ్రామానికి వెళ్తున్నది. ఈ క్రమంలో ఆముదాపల్లి గ్రామ శివారులో కారు బైక్‌ను ఢీ కొట్టడంతో వెనుక కూర్చున్న సుజాత కింద పడడంతో గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు సుజాతను కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్టు


గంజాయితో పట్టుబడ్డ యువకులు

గన్నేరువరం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): గంజా యిని తరలిస్తున్న ము గ్గురు యువకులను శుక్ర వారం గన్నేరువరం పోలీ సులు పట్టుకున్నారు. ఎస్సై తాండ్ర నరేష్ తెలిపిన వివరాల ప్రకారం. మండ లంలోని గునుకుల కొం డాపూర్ గ్రామశివారులో శుక్రవారం వాహనాల తనిఖీని నిర్వహించారు. రెండు బైకులపై ముగ్గురు యువకులు గునుకుల కొండాపూర్ వైపు వెళుతుం డగా అనుమానించిన పోలీసులు తనిఖీ చేయగా వంద గ్రాముల గంజాయి లభించింది. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నేముల వివేక్, చిగురుమామిడి మండలం ముదిమా ణిక్యం గ్రామానికి చెందిన నిమ్మకంటి శివ, గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామానికి చెందిన కాట గణేశ్ అనే వ్యక్తుల నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు రెండు బైకులు, మూడు ఫోన్‌లను స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నామని ఎస్సై తాండ్ర నరేష్ తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు ఐదు వేల రూపాయలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

ప్రయాణికులపైకి దూసుకువెళ్లిన లారీ

- ఒకరి మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

సుల్తానాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులపైకి ఓ లారీ దూసుకువెళ్లింది. ఈ ప్రమాదంలో ఓ మహిళ అక్కడకక్కడే మృతిచెందగా, ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. సుల్తానాబాద్ మండలంలోని చిన్నకలువల ఎస్సీ కాలనీకి చెందిన కలువల శంకరమ్మ(45), నారాయణపూర్ గ్రామానికి చెందిన వేల్పుల సూరమ్మ బస్సు కోసం ఎదురుచూస్తుండగా, కరీంనగర్ వైపు నుంచి పెద్దపల్లి వైపు ఎరువుల లోడ్‌తో వెళ్తున్న లారీ ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని తప్పించే క్రమంలో ప్రయా ణికుల పైకి దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కలువల శంకరమ్మ మృతిచెందగా, వేల్పుల సూరమ్మతో పాటు పెరుకపల్లికి చెందిన ద్విచక్ర వాహనదారుడు శ్రీనివాస్‌లు గాయపడ్డారు. వారిని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం కరీంనగర్ తరలించారు. పోలీ సులు సంఘటనా స్థలానికి వచ్చి ప్రమాదాన్ని పరిశీలించారు.

పోచమ్మ మైదానంలోని నిర్మాణాల తొలగింపు

కోల్‌సిటీ, జనవరి 10(ఆంధ్రజ్యోతి): గోదావరిఖని పోచమ్మ మైదానంలోని మున్సిప ల్ షాపింగ్ కాంప్లెక్స్ ముందున్న నిర్మాణాల ను శుక్రవారం సాయంత్రం నగరపాల క సంస్థ తొలగించింది. సుమారు రూ.8కోట్లతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ వినియోగం లోకి రాక మూలనపడి ఉంది. కాంప్లెక్స్ నిర్మాణానికి గతంలో పోచమ్మ మైదానంలో ఉన్న మున్సిపల్ మార్కెట్, సింగరేణి బ్యారెక్స్, ఐఎన్‌టీయూసీ కార్యాలయం తదితర షాపులను అప్పటి పాలకవర్గం తొలగించింది. తరువాత సింగరేణి ఆ స్థలాన్ని అధికారికంగా మున్సి పల్‌కు అప్పగించ డంతో డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. ఆ స్థలం చుట్టూ మున్సి పల్ ఫెన్సింగ్ కూడా వేసింది. తరువాత బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారం లోకి రావడంతో పట్టాదా రులుగా చెప్పుకుంటున్న వారు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేయడం, అప్పటి కమిషనర్ డీటీసీపీ అనుమతులు ఉన్న స్థలానికి ఎల్ఆర్ఎ స్‌లు, ప్రహరీ నిర్మాణ అనుమతులు ఇవ్వడం వివాదం రేపింది. కొందరు ఆ స్థలంలో భవనాలు నిర్మించారు. దీనిపై సింగరేణి ఎవిక్షన్ జరిపి షాపులను సీజ్ చేసింది. హైకోర్టులో సింగరేణి కేసు వేసింది. సింగరేణి ప్రభుత్వానికి అప్పగించిన ఈ స్థలంపై వివాదం కొనసాగు తూనే ఉన్నది. శుక్రవారం పోచమ్మ మైదానంలోని మున్సిపల్ కాంప్లెక్స్ ముందు న్న నిర్మాణాలను కార్పొరేషన్ కూల్చివేసింది.


నిర్మాణాలను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

బాలిక కిడ్నాప్ కథ సుఖాంతం

- బాలల సంరక్షణ సమితి ఆధ్వర్యంలో అమ్మమ్మకు అప్పగింత
- ముగ్గురి నిందితుల అరెస్ట్
- వివరాలు వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల క్రైం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): రాజ న్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజన్న సన్నిధిలో గత నెల 23న కిడ్నాప్‌నకు గురైన నాలుగేళ్ల బాలిక కథ సుఖాం తమైంది. ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు బాలికను బాలల సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆమె అమ్మమ్మకు అప్పగించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాల యంలో ఎస్పీ అఖిల్ మహాజన్ వివ రాలు వెల్లడించారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని చింతల పల్లికి చెందిన సింగారపు లాస్య మతిస్థిమితం కోల్పోయి భర్త మధుతో దూరంగా ఉంటోంది. లాస్య తన కూతురు సింగారపు అద్విత (4)తో కలిసి రాజన్న దర్శనానికి వచ్చింది. మహబూబాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు మహిళలు కూడా అదే సమ యంలో రాజన్న దర్శనానికి వచ్చారు. లాస్యతో చనువుగా ఉండి అందరూ కలిసి రాజన్న సన్నిధి లో నిద్రచేసి మొక్కు లు తీర్చుకున్నారు. లాస్యకు మతిస్థిమితం సరిగా లేక బాలికను పట్టించుకోవ డం లేదని గ్రహించిన వారు ఆ బాలికను దగ్గరికి తీసుకొని డిసెంబరు 23న ఎత్తుకెళ్లారు. బాలిక మేనమామ లాస్యను వెతుక్కుంటూ వేములవాడ వచ్చి ఆమెతో పాటు అద్విత లేక పోవడం గుర్తిం చాడు. తన కోడలు కనిపించడంలేదని డిసెంబరు 30న పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఈ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. బాలిక తల్లి మతి స్థిమితం కోల్పోవ డంతో, పోలీసులకు అవసరమైన సమాచారం అందించలేక పోయింది. బాలిక ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేప ట్టారు. వేములవాడతో పాటు వివిధ ప్రాంతాల లో, ముఖ్యంగా బస్టాండ్‌లలో సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. నిందితులు మహబూబాబాద్ జిల్లాలోని ఒక గ్రామంలో ఉన్న ట్లు తెలుసుకు న్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మిలట్రీ కాలనీకి చెందిన శ్రీరామోజీ వెంకటన ర్సమ్మ (50), గంభీరపు అంజవ్వ (40), అదే జిల్లాలోని మల్యాల గ్రామానికి చెందిన కున పురి ఉప్పలమ్మ(55) బాలికను అపహరించిన ట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని రిమాం డ్‌కు తరలించారు. లాస్య పరిస్థితి బాగా లేకపో వడంతో బాలిక అద్వితను జిల్లా కేంద్రం లోని బాలల సంరక్షణ సమితి చైర్మన్ కంటం అంజయ్యకు అప్పగించా రు. ఈ మేరకు అనంతరం బాలిక అమ్మమ్మకు అధికారులు అప్ప గించారు. కేసును ఛేదిం చిన వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, వేముల వాడ టౌన్ సీఐ వీరప్ర సాద్, టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సదన్‌కుమార్, ఎస్సై లు సుధాకర్, రమేశ్, జునైద్, కానిస్టేబుళ్లు తిరుపతి, రాజేశ్, అక్తర్, శ్రీనివాస్, మహిపాల్, ఇమ్రాన్, గోపాల్, బాబాయ్‌లను ఎస్పీ అభినం దించారు.


మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

పెద్దపల్లి రూరల్, జనవరి 10 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని రంగాపూర్ శివారు లో శుక్రవారం మంథని వైపు వెళ్తున్న బొలె రో వాహనాన్ని ద్విచక్రవా వానం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంథని ప్రాంతం నుంచి పెద్దపల్లికి మంగపేటకు చెందిన రాజ్ కుమార్(20), అప్పన్నపేటకు చెందిన అభి లాష్(18) ఇద్దరు ద్విచక్రవా హనంపై పెద్దపల్లికి వస్తున్న తరుణంలో మంథని వైపు వెళ్తున్న బొలెరో వాహనానికి ఢీకొన డంతో రాజ్‌కుమార్ అక్కడికక్కడే మృ తి చెందాడు. మరో యువకుడు అభిలాష్‌కు పెద్దపల్లి ఆసుపత్రికి తరలించేలోపే మా ర్గమధ్యలో మృతిచెందినట్లు తెలిపారు. సంఘటనపై ఫిర్యాదు రాలేదని బసం త్‌నగర్ ఎస్ ఆర్.స్వామి తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

వీణవంక, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): చల్లూరు గ్రామ శివారులోని సబ్ స్టేషన్ స మీపంలో పేకాట ఆడుతున్నారన్న సమా చారం మేరకు శుక్రవారం దాడి చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఏడుగురిను అదుపులోకి తీసుకున్నామ ని, రూ. 15,600 నగదు స్వాధీనం చేసు కున్నామని తెలిపారు. పేకాట ఆడితే చర్యలు ఉంటాయని తెలిపారు.


రాఘవాపూర్ రైల్వే సైడింగ్‌లో ఉన్న బొగ్గు కుప్పలు

కోల్ ట్రాన్స్‌పోర్ట్‌లో గోల్‌మాల్

రూ.10కోట్ల అవినీతికి తెరలేపిన కాంట్రాక్టర్

- రవాణా నిలిపివేసిన ఎన్‌టీపీసీ

గోదావరిఖని, జనవరి 10 (ఆంధ్ర జ్యోతి): సింగరేణి నుంచి ఎన్‌టీపీసీకి బొగ్గు రవాణా చేసే ఓ కాంట్రాక్టర్ బొగ్గును కల్తీ చేసి రూ.10కోట్ల మేర అక్రమానికి పాల్పడిన సంఘటన ఆల స్యంగా వెలుగుచూసింది. ఎన్‌టీపీసీకి పెద్ద నిఘా నేత్రాలు, పకడ్బందీ క్వాలిటీ కంట్రోల్ వ్యవస్థలున్నా అన్నింటి కళ్లుగప్పి కేవలం రెండు మాసాల్లోనే రూ.10 కోట్లు దిగమింగాలని చూసిన కాంట్రాక్టర్ అవినీతిని ఎన్‌టీపీసీ పసి గట్టింది. ఇందుకు సంబంధించిన వివ రాలు ఇలా ఉన్నాయి... ఎన్‌టీపీసీ కర్ణాటకలోని కుడిగి విద్యుత్ సంస్థ అవసరాల కోసం సింగరేణి నుంచి నా లుగు మాసాల క్రితం బొగ్గు కొనుగోలు చేసింది. సింగరేణి ఈ బొగ్గును జీడీకే 5ఓసీపీ, జీడీకే 11ఇంక్లైన్ నుంచి సరఫరాకు కేటాయించింది. సింగరేణి నుంచి జీ10, జీ11 గ్రేడ్ బొగ్గును కుడిగి ప్రాజెక్టుకు ఎన్‌టీపీసీ తీసుకెళ్లాల్సి ఉంది. ఈ బొగ్గు రవాణా కోసం ఎన్‌టీపీసీ నాలుగు మాసాల క్రితం ట్రాన్స్ పోర్టు టెండర్ పిలిచింది. మహారాష్ట్రకు చెందిన ఒక కోల్ ట్రాన్స్‌పోర్టర్ ఈ టెండర్ దక్కించు కున్నాడు. 4లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయాల్సి ఉంది. బొగ్గు కేటాయించిన గనుల నుంచి రామగుండం సమీపంలోని రాఘవా పూర్ రైల్వే సైడింగ్ వరకు లారీల ద్వారా అక్కడి నుంచి రైలు మార్గం ద్వారా కుడిగికి కాంట్రాక్టర్ బొగ్గు పంపించాడు. లారీల ద్వారా రాఘవాపూర్ రైల్వే సైడింగ్ సమీపంలో బొగ్గును పోగు చేసుకుని అక్కడి నుంచి ట్రైన్‌లో పంపిస్తారు. ఇక్కడే కాంట్రాక్టర్ తన అవినీతికి తెరలేపాడు. సింగరేణి నుంచి వెళ్లిన జీ10, జీ11 బొగ్గులో కోల్ యాష్, కోల్ బఠాని కలిపి ఎన్‌టీపీసీకి బొగ్గు రవాణా చేశాడు. ఇప్పటి వరకు 2లక్షల టన్నుల బొగ్గు సదరు కాంట్రాక్టర్ కర్ణాటక ఎన్‌టీపీసీ ప్లాంట్‌కు పంపించాడు. కుడిగి ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో ఏర్పడిన మార్పులను పరిశీలించిన ఎన్‌టీపీసీ క్వాలిటీ అధికారులు బొగ్గు కల్తీని గుర్తిం చారు. ఈ కాంట్రాక్టర్ ద్వారా సర ఫరా అయ్యే బొగ్గును నెల రోజుల క్రితం నిలిపివేశారు. దీంతో ఈ బాగోతం వెలుగు చూసింది.

సింగరేణి జైపూర్ విద్యుత్ ప్లాంట్‌లో విద్యుత్ తయారీకి బొగ్గును వాడిన తరువాత బొగ్గు కొంత బూడిద రూపంలో కొంత బఠానీ సైజులో మిగిలిన బయటకు వస్తుంది. ఈ బొగ్గును కూడా సింగరేణి ప్రైవేట్ కాంట్రా క్టర్లకు అమ్ముతుంది. ఈ బొగ్గు రూ.600లకు టన్ను చొప్పున గోదావరిఖనికి చెందిన ఒక కాంట్రాక్టర్ టెండర్ తీసుకుని అమ్ముతు న్నాడు. రూ.600లకు టన్ను చొప్పున దొరికే ఈ కోల్ బఠానిని కాంట్రాక్టర్ ఎన్‌టీపీసీకి బొగ్గు రవాణా చేసే బొగ్గులో కలిపి కర్ణాటకకు సరఫరా చేస్తున్నాడు. సింగ రేణి నుంచి కొనుగోలు చేసే బొగ్గు ధర టన్నుకు రూ.3వేలు ఉంటుంది. కానీ రూ.600లకే దొరికే ఈ కోల్ బఠానిని అందులో కలిపి పంపిస్తున్నాడు. అంటే టన్నుకు రూ.2400 అక్రమంగా సంపాదించేం దుకు కోల్ ట్రాన్స్‌పోర్టర్ తెరలేపాడు. ఇప్పటికి సరఫరా అయిన 2లక్షల టన్నులో సుమారు 40వేల టన్నులు నాసిరకం బొగ్గును కలిపి రవాణా చేసినట్టు తెలుస్తున్నది. బొగ్గు కల్తీ చేసి ఎన్‌టీపీసీకి పంపించడమే కాకుండా ఎన్‌టీపీసీ కోసం సింగరేణి నుంచి తెచ్చి న మేలు రకం బొగ్గును రాఘవాపూర్ నుంచే లారీల ద్వారా ప్రైవేట్‌గా అమ్ముకొని కూడా కాంట్రాక్టర్ సొమ్ము చేసుకునట్టు తెలుస్తున్నది. ఇదే రాఘవాపూర్ రైల్వే సైడింగ్ సమీపంలో ఒక ప్రైవేట్ బొగ్గు మాఫియా వేల టన్నుల నకిలీ బొగ్గును, బొగ్గు డస్టును, బొగ్గు బఠానీని కుప్పలుగా పోసి అమ్ముతూ ఉంటుంది. ఈ మాఫియా నుంచి కూడా సదరు కోల్ ట్రాన్స్ పోర్టర్ వేల టన్నుల బొగ్గును కొనుగోలు చేసిన ట్టు తెలిసింది.

● కోల్ వ్యాగన్ల క్లీనింగ్ కోసం టెండర్లు

రామగుండం రైల్వే స్టేషన్‌లో కోల్ వ్యాగన్ల క్లీనింగ్ కోసం టెండర్లు పిలుస్తారు. గతంలో రూ.కోటికి ఉన్న టెండర్ ఇప్పుడు రూ.2 కోట్లకు పెంచి ఒక కాంట్రాక్టర్ తీసుకున్నాడు. రైల్వే వ్యాగన్లు శుభ్రం చేస్తున్నప్పుడు టన్నుల కొద్దీ బొగ్గు మిగులుతుంది. ఆ బొగ్గును పోగుచేసి అమ్ముకుంటున్న కాంట్రాక్టర్ కూడా ఈ బొగ్గు ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్‌కు వేల టన్నుల బొగ్గును సరఫరా చేసినట్టు సమాచారం. వ్యాగన్లను క్లీన్ చేసే కాంట్రాక్టు తీసు కున్న కాంట్రాక్టర్ కూడా రైల్వే అధికారులు, సిబ్బం దిని మేనేజ్ చేసుకుని బొగ్గు సరఫరా ట్రైన్లను కొంత సేపు నిలుపుకుని టన్నుల కొద్ది బొగ్గును క్లీనింగ్ డస్ట్‌లో కలుపు కుని అమ్ముకుంటున్నట్టు పరిశీలనలో తేలినట్టు సమాచారం.

● కాంట్రాక్టర్‌పై చర్యలకు సిద్ధం

సింగరేణి ప్రాంతంలోని రాఘవాపూర్, రెబ్బెన, రేచిని, మంద మర్రి, బెల్లంపల్లి రైల్వే సైడింగ్‌ల్లో ఈ అక్రమ బొగ్గు దందా యథేచ్ఛగా కొనసాగుతున్నది. బొగ్గు రవాణాలో జరిగిన కల్తీపై ఎన్‌టీపీసీ యాజమాన్యం కాంట్రాక్టర్‌పై చర్యల కు సిద్ధమైంది. రాఘావాపూర్ రైల్వే సైడింగ్ నుంచి వచ్చిన బొగ్గులో కల్తీ జరిగినట్టు తమ దృష్టికి వచ్చిందని ఎన్‌టీపీసీ అధికారవర్గాలు తెలియ జేశాయి. దీనిపై పూర్తిస్థాయి విచా రణ జరిపి చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు. ఇక్కడి నుంచి సరఫరా అయ్యే బొగ్గు నిలిపివేయడంతో కుడిగి ఎన్‌టీపీసీ ప్రాజెక్టుకు అంతర్జాతీయ మార్కెట్ నుంచి బొగ్గు కొనుగోలు చేస్తున్నట్టు ఎన్‌టీపీసీ వర్గాలు తెలిపాయి. సింగరేణి యాజమాన్యం కూడా తమ మార్కెట్‌ను కాపాడుకునేందుకు బొగ్గు కల్తీపై దృష్టి సారించాల్సి ఉంది. సింగరేణి ప్రాంతంలోని రైల్వే సైడింగ్‌ల వద్ద కూడా సంస్థ ఎస్అండ్‌పీసీ, విజిలెన్స్ విభాగాలు బొగ్గు నాణ్యతపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.




హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్ పోటీలో ముగ్గులు వేస్తున్న మహిళలు



పోటీలో పాల్గొన్న మహిళలతో సినీనటి వైష్ణవి చైతన్య

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ రాష్ట్ర స్థాయి ముత్యాల ముగ్గుల పోటీ ఫైనల్స్



ముగ్గు వేస్తున్న సినీ నటి వైష్ణవి చైతన్య

"ముత్యాల ముగ్గులు నేలమ్మను పలకరించాయి. చుక్కలతో వేసిన రంగవల్లుల మధ్య గొబ్బెమ్మలు.. చెరుకుగడలు.. పిండి వంటల అలంకరణలతో సంక్రాంతి శోభను ముందే తెచ్చాయి. ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు.. గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్ వారి పర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) తెలంగాణ రాష్ట్ర స్థాయి ఫైనల్స్ పోటీలు హైదరాబాద్‌లోని సనత్‌నగర్ జీహెచ్‌ఎంసీ మున్సిపల్ గ్రౌండ్‌లో ఉల్లాసంగా.. ఉత్సాహంగా శుక్రవారం జరిగాయి. విజేతలకు ముఖ్య అతిథులు సినీనటి వైష్ణవీచైతన్య, సినీనటుడు వడ్లమాని సాయి శ్రీనివాస్ బహుమతులను అందజేశారు."




పోటీలో రంగవల్లులు వేస్తున్న మహిళలు



ముగ్గు వేస్తున్న మహిళ





బహుమతుల ప్రదానోత్సవంలో మాట్లాడుతున్న సినీ నటుడు వడ్లమాని సాయి శ్రీనివాస్, చిత్రంలో న్యాయ నిర్ణేతలు పి. రజని, డాక్టర్ పి. శ్రీలక్ష్మి, నటి వైష్ణవీ చైతన్య, సంతూర్ హైదరాబాద్ ఏరియా మేనేజర్ సంజీవ్ మోదీ, ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్ ఇన్‌చార్జి కృష్ణప్రసాద్

ఎన్‌సీఆర్‌సీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా
నల్మాసు ప్రభాకర్



నియామక పత్రాన్ని అందుకుంటున్న ప్రభాకర్

మంథని, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మంథనికి చెందిన నల్మాసు ప్రభాకర్ ఎన్నిక హైదరాబాద్‌లోని కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్‌రావు నుంచి నియామకపు పత్రాన్ని శుక్రవారం అందుకున్నారు. ఈసందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ వ్యాపార, వాణిజ్య వర్గాల వద్ద వినియోగదారులు నష్టపోకుండా చూస్తామన్నారు. తమ సంస్థ ద్వారా అధికారుల దృష్టికి వినియోగదారుల సమస్యలు తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. వారికి న్యాయం జరిగేలా పోరాడుతామన్నారు.


మారం తిరుపతికి డాక్టరేట్

పెద్దపల్లి కల్చరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని జూలపల్లి మండలానికి చెందిన మారం తిరుపతి యాదవ్‌కు అమెరికా దేశానికి చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. రాష్ట్రంలో గొర్రెల కాపరుల స్థితిగతులు, ఆర్థిక ఎదుగుదల, మాంస ఉత్పత్తిలో నూతన పద్ధతులపై 12 ఏళ్లుగా పరిశోధన, అధ్యయనం చేస్తున్న క్రమంలో డాక్టరేట్‌ను శుక్రవారం అందజేశారు. తమిళనాడు రాష్ట్ర రాజధాని మద్రాస్ నగరంలో రాజ అన్నమలై మంద్రంలో యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ పి మాన్యువల్, వైస్‌చాన్సలర్ రిటైర్డ్ తమిళనాడు హైకోర్టు జడ్జి డాక్టర్ కె. వెంకటేష్‌ల చేతుల మీదుగా తిరుపతికి అందించారు.



రేపు అక్షర యోధుడు అలిశెట్టి జయంతి, వర్ధంతి

కరీంనగర్ కల్చరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి జిల్లాకు చెందిన అభ్యుదయ, యువ కవి అలిశెట్టి ప్రభాకర్. పేదరికంలో పుట్టి, పేదల తరఫున కవిత్వాన్ని రాసిన ప్రజాకవి. ప్రశ్నించే తత్వం ఎజెండాగా పలు సామాజిక అంశాలపై స్పందిస్తూ అద్భుత, ఆలోచనా పూరిత కవిత్వాన్ని పండించి ఆలోచింపజేశారు. జగిత్యాలలో జనవరి 12, 1956లో జన్మించిన ఆయన క్షయ వ్యాధితో బాధపడుతూ 1993 జనవరి 12న మృతి చెందారు. జయంతి, వర్ధంతి ఒకే రోజు కావడం యాదృచ్ఛికం. తొలుత ఆర్టిస్ట్‌గా కళా ప్రస్థానం ప్రారంభించి, అనంతరం కవిత్వ రంగంలో ప్రవేశించారు. జగిత్యాల, కరీంనగర్ లలో స్టూడియో నడుపుతూ కారణాంతర పరిస్థితుల వల్ల తన మకాంను హైదరాబాద్‌కు మార్చి చిత్రలేఖ స్టూడియో ప్రారంభించి కవిగా ఎదిగి పోయా రు. సంపాదన కోసం చూడకుండా, ఓ దశలో ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయ కుండా నిస్వార్థంగా చివరి శ్వాస వరకు అక్షర ప్రయాణం కొనసాగించారు. 1978లో ఎర్ర పావురాలు, 1979లో మంటల జెండాలు, 1981లో చురకలు, 1985లో రక్త లేఖ, 1989లో ఎన్నికల ఎండమావి, 1990లో సంక్షోభగీతం, 1992లో సిటీలైఫ్ కవితా సంకలనాలను వెలువరించారు.



● **రేపు డాక్టర్ బెల్లి యాదయ్యకు అలిశెట్టి రాష్ట్రస్థాయి పురస్కారం**

గత కొన్నేళ్లుగా తెలంగాణరచయితల వేదిక ఆధ్వర్యంలో మాజీ ఎంఎల్‌సి నారదాసు లక్ష్మణరావు శాశ్వత పురస్కార ప్రదాతగా అందించే అలిశెట్టి ప్రభాకర్ రాష్ట్రస్థాయి సాహిత్య పురస్కారాన్ని 2025 సంవత్సరానికి ఆదివారం ఉదయం 10 గంటలకు ఫిలింభవన్‌లో నల్లగొండ జిల్లా కవి డాక్టర్ బెల్లి యాదయ్యకు అందజేయనున్నారు.

ఓసీపీ బ్లాస్టింగ్‌లపై విఠల్‌నగర్‌వాసుల ఆగ్రహం



ఓసీపీ-5కి వెళుతున్న కాలనీవాసులు, కార్పొరేటర్

కోల్‌సిటీ, జనవరి 10(ఆంధ్రజ్యోతి): సింగరేణి ఓసీపీ-5లో మోతాదుకు మించి బ్లాస్టింగ్‌లు చేయడం వల్ల తమ ఇండ్లకు పగుళ్లు వస్తున్నాయని, దుమ్ముతో వ్యాధులు వస్తున్నాయంటూ కార్పొరేటర్ బొడ్డు రజిత ఆధ్వర్యంలో కాలనీవాసులు శుక్రవారం ఆందోళనకు దిగారు. ఓసీపీ-5 సైట్ ఆఫీస్‌కు వెళ్లేందుకు ప్రయత్నించగా సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. పీవో రావాలంటూ స్థానికులు బైఠాయించారు. ప్రాజెక్టు అధికారి స్థానికులతో చర్చించారు. ఈ సందర్భంగా మోతాదుకు మించిన బ్లాస్టింగ్‌లు తగ్గించాలని, బొగ్గు ఓవర్ లోడ్‌తో వెళ్లడం వల్ల దుమ్ముధూళి వస్తుందని, గ్రీన్ క్లాత్ కట్టించాలని డిమాండ్ చేశారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని పీవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొడ్డు రవీందర్, బొబ్బిలి సతీష్, తోడేటి శంకర్‌గౌడ్, బాబు, శ్రావణ్, పవన్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల ధర్నా

మంథని, జనవరి 10(ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఫిబ్రవరి నెలలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు 18 వేల ఫిక్సడ్ వేతనం ఇవ్వాలని, ప్రమాద బీమా రూ.50లక్షలు, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని, వీటిపై మంత్రి శ్రీధర్‌బాబు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు బూడిద గణేష్, అమృత, విజయ, స్వప్న, సునీత, కళ్యాణి, మల్లేశ్వరి, రమలు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు

సాకులు చెప్పి తప్పించుకుంటే
చర్యలు తప్పవు

● రైల్వే సమీక్షా సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్

కరీంనగర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి, ప్రతినిధి): రైల్వేలైన్, ఆర్‌ఓబీల నిర్మాణంలో సాకులు చెప్పి తప్పించు కుంటూ జాప్యం చేస్తే చర్యలు తప్పవని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో రైల్వే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఓబిల నిర్మాణంతో జాప్యంపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోరా అని ప్రశ్నించారు. ఉప్పల్ ఆర్‌ఓబి నిర్మాణం మార్చిలోపు పూర్తి చేయకుంటే చర్యలు తప్పవన్నారు. తీగలగుట్టపల్లి ఆర్‌ఓబీ అడ్డంకులన్ని వెంటనే పరిష్కరించాలన్నారు. ఇకపై ప్రతి నెలా రైల్వే ప్రాజెక్టులపై సమీక్షిస్తామని, జాప్యం చేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. నిర్ణీత గడువులోగా ఆయా ప్రాజెక్టు పనులన్నీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జమ్మికుంట ఉప్పల్ ఆర్‌ఓబీ నిర్మాణ పనుల్లో ఏళ్ల తరబడి జాప్యం చేస్తున్నారన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని రైల్వే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తీగల గుట్టపల్లి ఆర్‌ఓబీ పనుల జాప్యంపై ఫిర్యాదులు వస్తునే ఉన్నాయని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. భూసేకరణ, ఎలక్ట్రికల్, రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు మంజూరు కావడం లేదని అధికారులు బదులివ్వడంతో ఇవన్నీ ఇప్పుడు గుర్తుకు వస్తున్నాయా వెంటనే పరిష్కరించాలన్నారు. తీగలగుట్టపల్లి ఆర్‌ఓబీ నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. కరీంనగర్ రైల్వేస్టేషన్ పనులు 80 శాతం పూర్తయినట్లు తెలుసుకుని అభినందిం చారు. కరీంనగర్- హసన్‌పర్తి రైల్వేపై ప్రజలకు కలిగే ప్రయోజనాలపై ఆరా తీశారు. గ్రానైట్ రవాణా అంతా ప్రస్తుతం పెద్దపల్లి మీదుగా పోర్టుకు వెళ్తాయని, కరీంనగర్ హసన్‌పర్తి రైల్వేలైన్ నిర్మాణం పూర్తయితే దూర భారం తగ్గుతుందన్నారు. కరీంనగర్ నుంచి రైస్ ఎగుమతి కూడా లైన్ ద్వారా తీసుకెళ్ల వచ్చన్నారు. తిరుపతి వెళ్లే లైన్‌ను కరీంనగర్ హసన్‌పర్తి మీదుగా మళ్లిస్తే ప్రయాణికులకు సమయం ఆదా అవుతుందన్నారు. త్వరలోనే కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్వేలైన్ నిర్మాణంపై ప్రకటన చేస్తారన్నారు.

అయ్యప్ప భక్తులకు
నాందేడ్ నుంచి ప్రత్యేక రైలు

కరీంనగర్ రూరల్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): అయ్యప్ప దీక్ష ముగించుకుని శబరిమలై వెళ్లే భక్తుల కోసం రైల్వే శాఖ ప్రత్యేక రైలును నడుపుతోంది. శుక్రవారం నాందేడ్ నుంచి కరీంనగర్ మీదుగా కొల్లం వరకు ప్రత్యేక రైలు రాగా కరీంనగర్ రైల్వేస్టేషన్‌లో అయ్యప్ప మాలదారులు భారి సంఖ్యలో ప్రయాణించారు. ఈ రైలు నాందేడ్‌లో శుక్రవారం ఉదయం 5.30 నిమిషాలకు బయలు దేరగా, 12గంటలకు కరీంనగర్‌కు చేరుకుంది. రైలు కొల్లంకు శనివారం రాత్రి 7గంటలకు చేరుకుటుందని రైల్వే అధికారులు తెలిపారు. తిరిగి మళ్లీ కొల్లం నుంచి సోమవారం ఉదయం 2.30 గంటలకు బయలుదేరి సోమవారం ఉదయం 8.40నిమిషాలకు కరీంనగర్‌కు చేరుకుంటుంది. నాందేడ్‌కు మధ్యాహ్నం 3.30 నిమిషాలకు చేరుకుం టుందని తెలిపారు. అయ్యప్ప మాలదారుల కోసం ఈనెల 5న, 10వ తేదీన రెండుసార్లు ప్రత్యేక రైలును నడిపించింది.



కరీంనగర్‌లో నాందేడ్ నుంచి వచ్చిన ప్రత్యేక రైలు

భర్తపై అదనపు కట్నం కేసు

చందుర్తి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : అదనపు కట్నం కోసం భార్యను వేధించిన సంఘటనలో భర్తపై కేసు నమోదు చేసి నట్లు ఎస్సై అంజయ్య శుక్రవారం తెలిపారు. మండలంలోని నర్సింగాపూర్‌కు చెందిన మెరుపుల మధులత అలియాస్ నిఖిత వివాహం మర్రిగడ్డకు చెందిన మెరు పుల వెంకటేష్ తో 2011లో జరిగింది. వివాహ సమయంలో రూ.2లక్షలు, రెండు తులాల బంగారంతోపాటు ఇతర లాంఛ నాలు ఇచ్చా రు. రెండేళ్ల నుంచి అదనంగా మరో లక్ష రూపాయల కట్నం తీసుకురా వాలని వేధిం పులు మొదలుపెట్టాడు. ఈ నెల 8న ఇంట్లో నుండి వెళ్లగొట్టాడు. మధులత ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై తెలిపారు.

యశోద ఆసుపత్రిలో వైద్యశిబిరం

సుభాష్‌నగర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): నగరంలోని యశోద మెడికల్ సెంటర్‌లో శుక్రవారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కరీంనగర్‌లో యశోద సెంటర్ ఏర్పాటు చేసి 10 సంవత్సరాలు పూర్తికావడంతో వైద్యశిబిరం ఏర్పాటు చేశామన్నారు.

ఈకార్యక్రమంలో న్యూరో ఫిజీషియన్ డాక్టర్ మోహనకృష్ణ, మెడికల్ అంకాలజిస్టు డాక్టర్ కంచర్ల హరీష్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కళ్యాణ్‌రెడ్డి, కార్డియాలజిస్టు డాక్టర్ శ్రావణ్, పలువురు నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కూడారై వేడుక

కరీంనగర్ కల్చరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శనివారం వైష్ణవాలయాల్లో, శ్రీవైష్ణవ సంప్రదాయపరుల గృహాల్లో కూడారై వేడుక ఘనంగా జరుపనున్నారు. వివిధ రకాల పాత్రల్లో ఆలయాల్లో పాయసాన్ని స్వామికి నివేదించి భక్తులకు వితరణ చేయనున్నారు.

ఓపెన్‌జిమ్ ప్రారంభం

కరీంనగర్ రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలం ఇరుకుల్ల గ్రామంలో శుక్రవారం ఎస్‌డీఎఫ్ నిధులతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాశిపాక రాకేష్ నిర్మించిన ఓపెన్ జిమ్‌ను శుక్రవారం కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి పురమల్ల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, మండల అధ్యక్షుడు రాంరెడ్డి పాల్గొన్నారు.

నియామకం

గణేశ్‌నగర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మున్నూరుకాపు సంఘం యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కరీంనగర్ జిల్లా మంకమ్మతోటకు చెందిన సత్తినేని శ్రీనివాస్‌ను నియమించారు. ఈమేరకు మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్, వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్‌లు నియామక పత్రాలను అందజేశారు.

సిబ్స్ ఫౌండర్‌కు డాక్టరేట్

భగత్‌నగర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): సిబ్స్ ఫౌండర్ స్వప్నరావుకు కస్మోటాలజీ రంగంలో ప్రముఖ అమెరికన్ కంపెనీ శుక్రవారం చెన్నైలోని అన్నమలై మందిరంలో డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ పి మాన్యుల్ చేతుల మీదుగా డాక్టరేట్‌ను స్వప్నరావు అందుకున్నారు.

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సస్పెన్షన్

తిమ్మాపూర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ఎల్‌ఎండీ కాలనీ సమీకృత ఎస్సీ హాస్టల్‌లో బుధవారం ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ వి.రెవాను (అడ్మిన్) కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం సస్పెండ్ చేశారు. ఫుడ్ పాయిజన్ ఘటనపై విచారించిన అధికారులు కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు. దీని ఆధారంగా విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ వి.రెవాను (అడ్మిన్)ను కలెక్టర్ శుక్రవారం సస్పెండ్ చేశారు.

ముందస్తు సంక్రాంతి వేడుకలు





హుజూరాబాద్ అల్ఫోర్స్ పాఠశాలలో వివిధ వేషధారణలో చిన్నారులు, బొమ్మకల్‌లోని బిర్లా స్కూల్‌లో ముగ్గులు వేస్తున్న చిన్నారులు, కరీంనగర్‌లోని సిద్దార్థ పాఠశాలలో..

కరీంనగర్ కల్చరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు విద్యాసంస్థల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాన్సన్ గ్లోబల్ పాఠశాలలో భాగమైన ఏఎస్‌సి పాఠశాలలో చైర్మన్ మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, హరికృష్ణ, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు. ఎస్‌ఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ రామకృష్ణ పాల్గొన్నారు. వావిలాలపల్లిలోని సెయింట్‌పాల్స్ పాఠశాలలో వేడుకల్లో చైర్మన్ రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ లీనా ప్రియదర్శిని పాల్గొన్నారు. వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో జరిగిన వేడుకల్లో చైర్మన్ మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, హరికృష్ణ, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు. నగరంలోని మంకమ్మతోట, భగత్‌నగర్, సిద్ధార్థ పాఠశాలల్లో నిర్వహించిన వేడుకల్లో చైర్మన్ దాసరి శ్రీపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

●**కరీంనగర్ రూరల్:** కరీంనగర్ మండలం బొమ్మకల్ గ్రామంలోని బిర్లా ఓపెన్‌మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బబితా విశ్వనాధన్ పాల్గొన్నారు.

●నగునూర్ ప్రభుత్వ పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాతూరి రాజ్‌రెడ్డి, పద్మశ్రీ, సాఫియా బేగం, హరిత పాల్గొన్నారు.

●**భగత్‌నగర్:** కొత్తపల్లి మండలంలోని ఆసిఫ్‌నగర్, ఎలగందల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మ ఆనందం, కట్ట వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

●**హుజూరాబాద్:** పట్టణంలోని అల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పాల్గొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో రంగోలి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థినులకు మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక బహుమతులు అందజేశారు.

●**హుజూరాబాద్ లీగల్:** హుజూరాబాద్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. హుజూరాబాద్ సబ్ జడ్జి పీబీ కిరణ్‌కుమార్, జూనియర్ సివిల్ జడ్జి పి ఆలేఖ్య, మేజిస్ట్రేట్‌లు స్వాతి, పద్మసాయిశ్రీలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విజేతలను ప్రకటించారు.

●**జమ్మికుంట రూరల్:** పట్టణంలోని న్యూమిలీనియం ప్లే స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మునిపట్ల తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ వరుణ్‌రెడ్డి పాల్గొన్నారు.

●**శంకరపట్నం:** మండలంలోని మొలంగూర్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్‌ఎం నీరజ పాల్గొన్నారు.

●**చొప్పదండి:** రుక్మాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో, సిద్ధార్థ, గీర్వాణ, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, రాగంపేట అంగన్‌వాడీ కేంద్రంలో ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించారు.

●**రామడుగు:** గోపాల్‌రావుపేటలోని జడ్పీహెచ్‌ఎస్, రామడుగులోని విన్నర్‌స్కూల్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో వేణుకుమార్, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, వెంకట రాంరెడ్డి, మాజీ సర్పంచ్ పంజాల ప్రమీల, జగన్మోహన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

●**సైదాపూర్:** మండల కేంద్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు. వెన్నంపల్లి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ముగ్గుల పోటీలు అలరించాయి. కార్యక్రమంలో తహసీల్దార్ మంజుల, ఎంపీడీవో యాదగిరి, ఏపీఎం కుమారస్వామి పాల్గొన్నారు.

●**చిగురుమామిడి:** మండల కేంద్రంలో మండల స్థాయి ముగ్గుల పోటీలు అలరించాయి. తహసీల్దార్ ముద్దసాని రమేశ్, ఎంపీడీవో మధుసూదన్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



ఎస్వీజేసీ కళాశాలలో వేడుకలు

వాహనదారులకు తీరిన కష్టాలు

-తీగలగుట్టపల్లి రైల్వేఓవర్ బ్రిడ్జి వద్ద రోడ్డు నిర్మాణం



కరీంనగర్ రైల్వేస్టేషన్ సమీపంలో వేసిన రోడ్డు

కరీంనగర్ రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): నగర శివారు తీగలగుట్టపల్లి రైల్వేస్టేషన్ ఓవర్ బ్రిడ్జి మార్గంలో గురువారం రాత్రి తారు రోడ్డు వేయడంతో ప్రయాణికుల కష్టాలు తీరాయి. సంవత్సర కాలంగా గుంతలతో ఉన్న రోడ్డు ఒక్కసారి అద్దంలా మెరిసి పోవడంతో వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు. 18 నెలలుగా తీగలగుట్టపల్లి రైల్వేస్టేషన్ రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా అధ్వాన్నంగా మారింది. గుంతలు పడి రహదారిపై వెళ్లేందుకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షాకాలంలో బురదతో, ఎండాకాలంలో దుమ్ముతో ఇబ్బందులు పడ్డారు. గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారే సమయానికి ఆ దారి రూపురేఖలు పూర్తిగా మారి పోయాయి. దీంతో వాహనదారులు ఆశ్చర్యానికి గురయ్యారు.

తీగలగుట్టపల్లి మార్గంలో వెళ్లే వాహనదారులు ఇబ్బంది పడుతున్న విషయం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి దృష్టికి తీసుకెళ్ళగా కేంద్ర ప్రభుత్వం నుంచి 36లక్షల రూపాయల సేతు బంధన్ నిధులను మంజూరు చేయించారు. శుక్రవారం కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ తీగులగుట్టపల్లి రైల్వేస్టేషన్, ఓవర్‌బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన కార్యక్రమం ఉండడంతో అధికారులు, కాంట్రాక్టర్లు రాత్రికి రాత్రే రోడ్డు వేశారు.

యువజన దినోత్సవం

గణేశ్‌నగర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ సేవా పథకం ఎన్‌సీసీ ఆధ్వర్యంలో జాతీయ యువజన ఉత్సవాలను ఎస్‌ఆర్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ కుమార్ యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ పాల్గొన్నారు.

వ్యాస రచన పోటీలు

సుభాష్‌నగర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు డిక్షనరీలు అందచేశారు. ఈకార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సాగర్, ప్రధానోపాధ్యాయురాలు స్వరూపరాణి, ప్రవీణ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, కె వేణుగోపాల్ శర్మ, హిమసాయి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఖరారు

(5వ పేజీ తరువాయి)

సభ్యత్వ నమోదు, ప్రచారం చేపడుతూ వస్తున్నారు. అయితే బీఆర్‌ఎస్ పార్టీ పరంగా ఏ రకమైన సన్నాహాలు జరగడం లేదు. దీంతో అసలు ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను పోటీలో నిలుపుతుందా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. అయితే పార్టీ నిర్ణయం ఎలా ఉన్నా కాంగ్రెస్ ఆశావహులుగా ఉన్న నరేందర్‌రెడ్డి, ప్రసన్న హరికృష్ణ, బీఆర్‌ఎస్ ఆశావహులు రవీందర్‌సింగ్, బీఎస్‌రావు ఇండిపెండెంట్‌లుగానైనా పోటీలో ఉంటారని ప్రచారం జరుగుతున్నది. బీజేపీలో అవకాశం దక్కని నేతలు పార్టీ నిర్ణయాన్ని శిరసావహిస్తారా లేక తిరుగు బాటు అభ్యర్థులుగా పోటీలో ఉంటారా అన్నది తేలాల్సి ఉన్నది.

గ్యాస్ లీకేజీతో ఇద్దరికి గాయాలు

కరీంనగర్ క్రైం, జనవరి 10: నగరంలోని కమాన్ ప్రాంతంలో పిండి వంటలు చేస్తుండగా సిలిండర్ నుంచి గ్యాస్ లీకేజీ కావడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కమాన్ ప్రాంతంలో నివాసం ఉంటున్న శిరీష అనే మహిళ సంక్రాంతి నేపథ్యంలో ఇంటిలో పిండి వంటలు చేస్తున్న క్రమంలో గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. మంటలను అదుపుచేసే క్రమంలో అభిరాం, అరుణలు గాయపడ్డారు. వెంటనే స్థానికులు స్పందించి మంటలను ఆర్పివేశారు.

లక్ష్మీనృసింహ హోమం

కరీంనగర్ కల్చరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): తిరుమలనగర్‌లోని మయూరగిరి పీఠంలో శుక్రవారం పీఠాధిపతి, జ్యోతిష, వాస్తు, ఆగమ శాస్త్ర పండితుడు నమిలకొండ రమణాచార్యస్వామి ఆధ్వర్యంలో లక్ష్మీనృసింహ హోమం నిర్వహించారు. కార్యక్రమంలో రామకృష్ణమాచార్యులు, రమేశ్‌స్వామి, వివేక్‌స్వామి, ఆకాశ్‌స్వామి, వినయ్‌స్వామి పాల్గొన్నారు.

టీఎన్‌జీవో కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గం



దారం శ్రీనివాస్‌రెడ్డి



సంగెం లక్ష్మణరావు

సుభాష్‌నగర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): టీఎన్‌జీవో కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శుక్రవారం స్థానిక టీఎన్‌జీవో భవన్‌లో నిర్వహించిన ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా దారం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శిగా సంగెం లక్ష్మణరావు, డైరెక్టర్లుగా ప్రభాకర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, రాజేశ్ భర ద్వాజ్, గంగయ్య, ఇరుమల్ల శారద, రాజేశ్వరి, జలాలుద్దీన్‌అక్బర్‌లను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కామారపు అశోక్ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా సహాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సర్దార్ హర్మిందర్‌సింగ్, పోలు కిషన్, రమేశ్, సబిత, మన్మిత్‌సింగ్, మహేశ్, శ్రీనివాస్, అజయ్ పాల్గొన్నారు.

వృద్ధుడికి విజయవంతంగా గుండె ఆపరేషన్

సుభాష్‌నగర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మెడికవర్ ఆసుపత్రిలో 75 ఏళ్ల వృద్ధుడికి గుండె ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించామని ఆసుపత్రి సీటీ సర్జన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. శుక్రవారం నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను తెలియచేశారు. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం ఎల్లంపల్లికి చెందిన ఎల్లయ్య అనే వృద్ధుడు అనారోగ్యంతో మెడికవర్ ఆసుపత్రికి రాగా గుండెలో రెండు వాల్వుల నుంచి రక్తం కారుతున్నట్లు గుర్తించామన్నారు. దీంతో ఎల్లయ్యకు సర్జరీని విజయ వంతంగా నిర్వహించామన్నారు. సమావేశంలో అనస్తీషియా వైద్యుడు డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఆసుపత్రి హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ హెడ్ కోట కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

స్వదేశీ మేళా బ్రోచర్ ఆవిష్కరణ

భగత్‌నగర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఎంపీ కార్యాలయంలో శుక్రవారం స్వదేశీ మేళా బ్రోచర్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వదేశి జాగరణ మంచ్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో ఫిబ్రవరి 11 నుంచి 16 వరకు రెండు లక్షల మందితో స్వదేశీ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరు రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ప్రధానంగా దేశీయ ఉత్పత్తులను ప్రదర్శనకు గాను 250 స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముక్క హరీష్‌బాబు, కల్లెం వాసుదేవరెడ్డి, చీటి మాధవరావు, దామోదర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, డాక్టర్ పుల్లెల పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

● **క్యాలెండర్ ఆవిష్కరణ**

కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ సమక్షంలో తపస్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

● నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గణేశ్‌నగర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సబ్‌స్టేషన్ల మరమ్మతుల లో భాగంగా శనివారం ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు నగరంలో, రూరల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ వన్, టు, రూరల్, ఏడీఈలు పంజాల శ్రీనివాస్‌గౌడ్, లావణ్య, గాదం రఘులు తెలి పారు. కిసాన్‌నగర్, అంబేద్కర్ నగర్, శివాజీ నగర్, ఆదర్శ నగర్, ఖాన్‌పురా, హుస్సేనిపుర, సుభాష్‌నగర్, బుట్టి రాజారామ్ కాలనీ, తీగలగుట్టపల్లి, సరస్వతినగర్, విద్యారణ్యపురిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఉదయం 9:30నుంచి 11:30 గంటల వరకు వావిలాలపల్లి, ఇందిరానగర్, రామాలయం, సవరన్ వీధి, డీఐజీ బంగ్లా, తేజ స్కూల్ ఏరియా, కోర్టు వెనుక వైపు, జ్యోతినగర్, ఐబి ప్రాంతం, క్రిస్టియన్ కాలనీలో విద్యుత్ ఉండదన్నారు.

● ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు స్టేడియం ఏరియా, ఎల్ఐసీ ఆఫీస్ ఏరియా, గణేష్‌నగర్, మెయిన్ రోడ్, ఆన్‌దిరాక్స్ బార్ ఏరియా, దోబీ ఘాట్ ఏరియా, కిషోర్ ఆటో స్టోర్ ఏరియాలో విద్యుత్ ఉండదన్నారు. ఉదయం 9:30 నుంచి 11:30 గంటల వరకు పద్మనగర్, రాంనగర్, మంకమ్మతోట, సంతోష్‌నగర్, వినాయకనగర్, కుర్మవాడ, శ్రీహరినగర్, పీటీసీ, మార్కండేయనగర్, ప్రగతినగర్, రాజీవ్‌పార్క్, పాత లేబర్‌అడ్డా, ఆదిత్య అపార్ట్ మెంట్ ఏరియా, సిద్దార్థ స్కూల్, వాసర హాస్పిటల్, పారమిత స్కూల్ ఏరియా, సాయిబాబా గుడి, లారెల్ స్కూల్, చింతకుంట ప్రాంతంలో విద్యుత్ ఉండదన్నారు. మధ్యాహ్నం 2గంటల నుంచి 4 గంటల వరకు వెంకటేశ్వర కాలనీ, రాంచంద్రపూర్ కాలనీలో అంతరాయం కలుగుతుందన్నారు.

●ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తీగలగుట్టపల్లి, నరస్వతినగర్, విద్యారణ్యపురి, మణికేశ్వరినగర్, నగునూర్, రేకుర్తి ప్రాంతం, కొత్తపల్లి, ముక్కుంపూర్, ఇరుకుల్ల, ఖాజీపూర్, బొమ్మకల్ ప్రాంతంలో విద్యుత్ ఉండదన్నారు. మధ్యాహ్నం 2గంటల నుంచి 5 గంటల వరకు చెర్లబుత్కూర్, సావనపల్లి, దుబ్బపల్లి, తాహరకొండపూర్, జూబ్లీనగర్, ఫకీర్‌పేట, బహదుర్ఖాన్‌పేట లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

● హుజూరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సబ్ స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్ ఏఈ శ్రీనివాస్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 1 నుంచి 2:30గంటల వరకు హుజూరాబాద్, బోర్నపల్లి, కొత్తపల్లి, తుమ్మనపల్లి గ్రామాలకు సరఫరా ఉండదని తెలిపారు.

● వీణవంక: వీణవంక, పోతిరెడ్డిపల్లి సబ్ స్టేషన్‌లలో మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్తు శాఖాధి కారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోతిరెడ్డిపల్లి, కొండపాక, హిమ్మాత్‌నగర్, గోవిందాపూర్, విలాసాగర్, నర్సింగాపూర్, కనపర్తి, రెడ్డిపల్లి, వీణవంక, రామకృష్ణాపూర్, శ్రీరాములపేట, బ్రహ్మణపల్లి, లస్మక్కపల్లి, అచ్చంపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు.

భక్తుల సందడి



ఎల్‌ఎండీలోని శ్రీవేంకటేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ



హుజూరాబాద్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు



చెర్లబూత్కూర్‌లో అలంకరించిన లక్ష్మీనరసింహస్వామి

ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. వేకువజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

● ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్



గన్నేరువరం మానసాదేవి ఆలయంలో గోవు, దూడలతో ఉత్తర ద్వార దర్శనాన్ని చేయిస్తున్న వేద పండితులు, భక్తులు

నిరుద్యోగుల పక్షాన పోరాటం

రామడుగు,జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపిస్తే నిరుద్యోగుల పక్షాన పోరాడుతానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి అన్నారు. షానగర్, గోపాల్‌రావుపేట, పెగడపల్లి మండల కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు.

మిస్సింగ్ కేసు నమోదు

ఇల్లందకుంట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన ఓ వ్యక్తిపై మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజకుమార్ తెలిపారు. మండ సారయ్య కుమారుడు వంశీ ఈ నెల 7న ఇంట్లో నుంచి వెళ్లాడు. ఇంటికి రాకపోవడంతో శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

'ఆశా కార్యకర్తలకు కనీస వేతనం చెల్లించాలి'

హుజూరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఆశా కార్యకర్తలకు రూ. 18వేల కనీస వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు కె శంకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఏ శివరాంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఈనెల 21న నిర్వహించే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు లత, సుజాత, పుష్పలత, విజయలక్ష్మీ, రమాదేవి, మదిన తదితరులు పాల్గొన్నారు.

'అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం'

తిమ్మాపూర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమ న్యాయం చేస్తోందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. 8వ డివిజన్ అలుగునూర్‌లో 50లక్షల రూపాయల నిధులతో వివిధ కుల సంఘ భవనా ల నిర్మాణాలకు శుక్రవారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సల్ల శారద రవీందర్, కాం గ్రెస్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ఎల్‌గౌడ్, పార్టీ జిల్లా కార్యాలయ ఇన్‌చార్జి మల్లారెడ్డి పాల్గొన్నారు.

●ఎల్‌ఎండీ కాలనీలో గల క్యాంపు కార్యాలయంలో ఆశావర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఆశావర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రజిత తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు

తిమ్మాపూర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): శ్రీచైతన్య ఇం జనీరింగ్ కళాశాలకు నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటే షన్ కౌన్సిల్ (న్యాక్)లో ఏ గ్రేడ్ గుర్తింపు లభించిందని విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీచైతన్య విద్యా సంస్థల సమావేశ మందిరములో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడా రు. కళాశాలలో వివిధ విభాగాలలో సౌకర్యాలు, బోధన పద్ధతులు, విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన, అధునాతన కంప్యూటర్ ల్యాబ్‌ను న్యాక్ బృందాలు పరిశీలించి సంతృప్తి చెందాయని తెలిపారు. సమావేశంలో కళాశాల డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఏవో రామారావు, మిడియా ఇన్‌చార్జి రమేష్ పాల్గొన్నారు



మాట్లాడుతున్న ముద్దసాని రమేశ్‌రెడ్డి

● సంక్షిప్తం..

● శంకరపట్నం: రజకులను కించపరిచేలా ఓ టీవీ ఛానల్ డిబేట్‌లో మాట్లాడిన చిట్టి బాబు అనే వ్యక్తి దిష్టిబొమ్మను రజక సంఘం మండలాధ్యక్షుడు తిరుపతి ఆధ్వర్యంలో శుక్రవారం దహనం చేశారు.

● జమ్మికుంట: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర 7,200 రూపాయలు పలికింది.

● జమ్మికుంట రూరల్: కొత్తపల్లికి చెందిన బండి వెంకటేష్ అనే గుమస్తా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గుమస్తాల సంఘం అధ్యక్షుడు పోషాల వెంకన్న ఆధ్వర్యంలో రూ.53వేలు సేకరించి అతడి కుమార్తె అన్విత్‌శ్రీ పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్ అందజేశారు.

● చొప్పదండి: బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ నవీన్‌కుమార్ రైతు భరోసా' ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వినతిపత్రం అందజేశారు.

- రేవెల్లి పెద్ద చెరువులో ఏర్పాటు చేసిన మోటర్లు వెంటనే తొలగించాలని రాగంపేటకు చెందిన మత్స్యకారులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఆందోళన చేశారు. కార్యక్రమంలో రాజేశం, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

● గన్నేరువరం: మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనంలో డీటీఎఫ్ (డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్) క్యాలండర్‌ను శుక్రవారం ఎంఈవో రామయ్య ఆవిష్కరించారు.

● రామడుగు: వెలిచాలలో రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు జన్మదినాన్ని పురస్కరించు కొని 20 మంది యువకులు రక్తదానం చేశారు.

● తిమ్మాపూర్: రోడ్డు మాసోత్సవాలలో భాగంగా కరీంనగర్‌లోని బిర్లా స్కూల్లో బస్సు డ్రైవర్లకు రోడ్డు నిబంధనలపై కరీంనగర్ డీటీవో శ్రీకాంత్ చక్రవర్తి అవగాహన సదస్సు నిర్వహించారు.

● గంగాధర: మండలంలోని మంగపేట అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సీడీపీవో కస్తూరి శుక్రవారం సభ నిర్వహించారు.

● ఇల్లందకుంట: సిరిసేడు అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభలో మెడికలాఫీసర్ తులసిదాస్‌తో కలిసి ఎంపీడీవో పుల్లయ్య మాట్లాడారు.

● సైదాపూర్ మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు, దొంత సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.